క్లుప్తంగా

అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం



సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత

దుబ్బాక: అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 14వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులను కౌన్సిలర్ ఆస యాదగిరితో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని ప్రతీ వార్డులో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణం చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో కోఆప్షన్ మెంబర్ ఆస స్వామి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాజమౌళి పంతులు, తదితరులు పాల్గొన్నారు.

క్షీరాభిషేకం



సీఎం, మంత్రి హరీశ్‌రావు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న గ్రామస్తులు

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని విఠలేశ్వర దేవాలయ పునర్ నిర్మాణానికి రూ. 42 లక్షలు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు చిత్రపటాలకు గ్రామస్తులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నవీన్, ఎంపీటీసీ సునీత సాగర్, ఉపసర్పంచ్ మధు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ కమిటీ సభ్యుడిగా హసన్



హసన్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

హుస్నాబాద్: కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ కమిటీ సభ్యుడిగా పట్టణానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఎండీ హసన్ నియామకం కాగా గురువారం పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కులాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ జెండా ఎగరాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బంక చందు, కౌన్సిలర్ వల్లపు రాజు, నాయకులు యాదవరెడ్డి, షబ్బీర్ పాల్గొన్నారు.

ఆహ్వానం



ఆహ్వానపత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్ తదితరులు

హుస్నాబాద్‌రూరల్: మండలంలోని పందిల్ల మహాలింగేశ్వరస్వామి, హనుమాన్ ఆలయాల ధ్వజస్తంభ ప్రతిష్ఠ ఉత్సవాలను సోమవారం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ తోడేటి రమేష్ గురువారం తెలిపారు. ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌ను ఉత్సవాలకు ఆహ్వానించారు. అనంతరం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకోవద్దు



మాట్లాడుతున్న ఎస్సై విజయభాస్కర్

వర్గల్(గజ్వేల్): క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు విపరిణామాలకు దారితీస్తాయని గౌరారం ఎస్సై విజయభాస్కర్ అన్నారు. బుధవారం రాత్రి అనంతగిరిపల్లిలో 'కనువిప్పు' కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరాలు, మూఢనమ్మకాలు, సామాజిక రుగ్మతలు, సోషల్ మీడియా ప్రభావం, మహిళల చట్టాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సెల్‌ఫోన్లు పోగొట్టుకుంటే సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు అప్‌లోడ్ చేయాలన్నారు. గంజాయి కలిగి ఉన్నా, క్రయ వి క్రయాల సమాచారం తెలిసినా వెంటనే సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ సునీత, తదితరులు పాల్గొన్నారు.

అనుబంధాల 'రాఖీ'

జిల్లావ్యాప్తంగా రక్షాబంధన్‌ను గురువారం ఘనంగా జరుపుకొన్నారు. ఉదయమే ఆడబిడ్డలు తమ పుట్టింటికి వెళ్లి తోబుట్టువులకు రాఖీలు కట్టి ఆత్మీయతను పంచారు. హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత నివాసంలో నిర్వహించిన రక్షా బంధన్ వేడుకల్లో ఎమ్మెల్యే సతీష్‌కుమార్ పాల్గొన్నారు. అలాగే కౌన్సిలర్ చిత్తారి పద్మ నివాసంలో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌కు మహిళలు రాఖీలు కట్టి ఆశీస్సులు అందజేశారు. హైదరాబాద్‌లోని మంత్రి హరీశ్‌రావు నివాసంలో సందడి నెలకొంది. సిద్దిపేట పట్టణ మహిళా విభాగం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు మంత్రి హరీశ్‌రావుకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. దుబ్బాక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు మహిళలు రాఖీలు కట్టారు.



హుస్నాబాద్: ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కు రాఖీ కడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత తదితరులు



హుస్నాబాద్: మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌కు రాఖీ కడుతున్న మహిళా నాయకురాళ్లు



గజ్వేల్: వంటేరు ప్రతాప్‌రెడ్డికి రాఖీ కడుతున్న ముస్లిం, మార్వాడి మహిళలు



సిద్దిపేట బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ



సిద్దిపేట జోన్: రాఖీ కడుతున్న సిద్దిపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల



సిద్దిపేటలో ఏకో రాఖీలు తయారు చేస్తున్న మహిళలు



దుబ్బాకటౌన్: రాఖీలు కట్టిన మహిళలకు స్వీటు తినిపిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు



చేర్యాల: పల్లా రాజేశ్వర్‌రెడ్డికి రాఖీ కడుతున్న చేర్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ స్వరూపరాణి



దుబ్బాక పోలీస్‌స్టేషన్‌లో..



సిద్దిపేటరూరల్: రాఖీ కడుతున్న చిన్నారి



మిరుదొడ్డి(దుబ్బాక): సోదరులకు రాఖీ కడుతున్న అక్క

ఘనంగా తీజ్ వేడుకలు



మొలకలు వచ్చిన బుట్టలను నిమజ్జనానికి తరలిస్తున్న మహిళలు

నంగునూరు(సిద్దిపేట): జేపీ తండాలో తొమ్మిది రోజులుగా నిర్వహించిన తీజ్ వేడుకలు గురువారం ముగిశాయి. కుల పెద్ద వస్త్రం, సర్పంచ్ భిక్షపతి నాయక్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఊరేగింపుగా వెళ్లి స్థానిక చెరువులో బుట్టలను నిమజ్జనం చేశారు. ఏటా నిర్వహించే ఉత్సవాలతో గ్రామం సుభిక్షంగా ఉంటుందని గ్రామస్తులు చెప్పారు.

నర్సరీ దాటని మొక్కలు

హుస్నాబాద్‌రూరల్: అధికారుల నిర్లక్ష్యంతో హరిత హారం నీరు గారుతోంది. ఇటీవల కోటి వృక్షార్చన కార్యక్రమంలో జిల్లెలగడ్డలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించిన అధికారులు గ్రామాల లక్ష్యం వైపు చూడలేదు. పంచాయతీ కార్యదర్శులు సైతం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టలేదు. దీంతో నర్సరీలో పెంచిన మొక్కలు అక్కడే రంగు మారుతున్నాయి. కోటి వృక్షార్చనలో గ్రామానికి 860 మొక్కలు నాటాలని అధికారులు పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. కానీ రెండు, మూడు గ్రామాలు మినహా ఎవరూ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టలేదు.



గాంధీనగర్ నర్సరీలోనే ఉన్న మొక్కలు

అణగారిన వర్గాలకు అవకాశం ఇవ్వాలి

నారాయణఖేడ్: నారాయణఖేడ్ కాంగ్రెస్ అభ్యర్థిగా అణగారిన వర్గాలకు అవకాశం కల్పించాలని టీపీసీసీ అసంఘటిత రంగ కార్మిక సంఘం రాష్ట్ర మాజీ చైర్మన్ దేవనూరు లక్ష్మణ్ కోరారు. నారాయణఖేడ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తనకు అవకాశం కల్పించాలని, ఈమేరకు పార్టీకి తాను దరఖాస్తు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఎం.మారుతి, శేరి జ్ఞానేశ్వర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు

మునిపల్లి(అందోల్): రాఖీ పౌర్ణమి పండగ సందర్భంగా ఇష్ట దేవతామూర్తులకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం మండలంలోని అంతారం జీవన్ముక్త సంస్థానంలో సంస్థాన పీఠాధిపతి జ్ఞానేశ్వర్ మహారాజ్ ఆధ్వర్యంలో పాండు రంగ విఠలేశ్వర, రుక్మా బాయి, బుదేరాలో శ్రీ భ్రమరాంభ మల్లికార్జునస్వామి, శ్రీ తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామికి భక్తులు పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

విశేష అలంకరణలో సంతోషిమాత



పటాన్‌చెరు టౌన్: సంతోషిమాత అవతరణ సందర్భంగా గురువారం పట్టణంలో కొలువైన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకుడు సంతోష్ మహారాజ్ దత్త మహారాజు తెలిపారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, హోమం, వ్రతాలు నిర్వహించామన్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారని దీంతో ఆలయ పరిసరాలు సందడిగా కనిపించాయి.

గొర్రెల పంపిణీ



లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేస్తున్న పశువైద్యాధికారి

పటాన్‌చెరు టౌన్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గొర్రెల పంపిణీ పథకాన్ని గొర్రెల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని పటాన్‌చెరు మండలం పశువైద్యాధికారి శైలేంద్ర జస్వాల్ అన్నారు. గురువారం మండలంలోని పెద్దకంజర్ల గ్రామంలో లబ్ధిదారులకు 12 యూనిట్ల గొర్రెలను పంపిణీ చేశారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు

దుబ్బాకటౌన్: మహిళలు అన్ని రంగాల్లో ముందున్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. గురువారం క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. పురుషులకు దీటుగా మహిళలు ఉద్యోగాలు, క్రీడల్లో రాణిస్తున్నారని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో పేద కుటుంబాల్లోని మహిళలు బయటకు రాలేకపోతున్నారని.. వారికి అండగా నిలిచేందుకు తాను శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే నియోజకవర్గంలోని మహిళలకు డ్రైవింగ్‌లో ఉచిత శిక్షణ ఇచ్చేందుకు దుబ్బాకలో శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఇందుకోసం ఈనెల 1వ తేదీ నుంచి 10 తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

బీఆర్ఎస్‌లో ఉద్యమకారులకు స్థానం లేదు

దౌల్తాబాద్(దుబ్బాక): బీఆర్ఎస్‌లో ఉద్యమకారులకు స్థానం లేదని, దుబ్బాక టికెట్ విషయంలో సోలిపేట కుటుంబానికి అన్యాయం జరిగిందని మండల కేంద్రానికి చెందిన సుచిత్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం బీఆర్ఎస్వీ మండల అధ్యక్ష పదవికి రాజీనామా చేసి ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో బీజేపీలో చేరారు.

వైభవంగా మార్కండేయ శోభాయాత్ర



నంగునూరు: శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

నంగునూరు(సిద్దిపేట)/ దుబ్బాక/ మిరుదొడ్డి: జంధ్యాల పూర్ణిమను పురస్కరించుకొని గురువారం మండల కేంద్రం నంగునూరులో పద్మశాలీ కులస్తులు మార్కండేయ శోభయాత్రను వైభవంగా నిర్వహించారు. గ్రామ వీధుల గుండా ఊరేగింపు నిర్వహించగా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. అలాగే దుబ్బాక పట్టణం, మిరుదొడ్డిలోని మార్కండేయ స్వామి ఆలయంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



మిరుదొడ్డిలో..



దుబ్బాక: పూజలు చేస్తున్న భక్తులు

సంక్షిప్త వార్తలు

◆ వేణు కుటుంబానికి అండగా ఉంటాం

గజ్వేల్: పట్టణానికి చెందిన రిపోర్టర్ వేణుమాధవ్ మృతి బాధాకరమని, బాధిత కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. చిన్న వయసులో ఆత్మహత్య చేసుకోవడం కుటుంబీకులకు తీరని శోకాన్ని మిగిల్చిందన్నారు. జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా వాటిని అధిగమించాలన్నారు. మృతుడి కుటుంబీకులను రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ పరామర్శించారు.

◆ బీజేపీలో చేరికలు


బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని బేగంపేటకు చెందిన జంగిటి లింగారెడ్డి గురువారం బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా నాయకులు మల్లేశంగౌడ్, రావుల బాల్‌రెడ్డి, కమలాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నాగరాజు, అమర్, సంపత్, లవన్, క్రాంతికుమార్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

◆ కొనసాగుతున్న దీక్షలు

చేర్యాల(సిద్దిపేట): చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందె బీరయ్య స్పష్టం చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు గురువారం నాలుగో రోజుకు చేరుకున్నాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ ప్రాంతాన్ని సిద్దిపేట జిల్లాలో కలిపిన తర్వాత అభివృద్ధికి నోచుకోలేదని వాపోయారు. రెవెన్యూ డివిజన్ కోసం ఐదేళ్లుగా పోరాటం కొనసాగిస్తున్న మంత్రి హరీశ్‌రావు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఇసాక్, వేణు, రమేష్, ఇక్బాల్, మహేష్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

◆ నూతన నియామకం

దుబ్బాకరూరల్: బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడిగా మండలంలోని గోసాన్‌పల్లికి చెందిన అంబటి శివ



ప్రసాద్‌గౌడ్‌ను ఎన్నుకున్నారు. ఈమేరకు గురువారం ఎమ్మెల్యే రఘునందన్‌రావు నియామక పత్రం అందజేశారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

◆ బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

నారాయణఖేడ్: కల్హేర్ మండలం ఫత్తేపూర్‌కు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు గురువారం డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి సమక్షంలో నారాయణఖేడ్‌లోని ఆయన స్వగృహంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బంగారు ఆభరణాల చోరీ

రామచంద్రాపురం(పటాన్‌చెరు): గుర్తు తెలియని దుండగులు ఓ ఇంటి తాళం పగులగొట్టి బంగారు ఆభరణాలు చోరీ చేశారు. ఈ సంఘటన కొల్లూరు పోలీస్‌స్టేషన్ పరిధి తెల్లాపూర్‌లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని మైహోం అంకురా విల్లాస్‌లో నివాసముండే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మనీష్ సింహా సోమవారం ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లాడు. గురువారం ఉదయం పొరుగింటి వారు ఫోన్‌చేసి తలుపులు తెరిచి ఉన్నాయని మనీష్ సింహాకు తెలిపారు. హుటాహుటిన బాధితుడు ఇంటికి వచ్చి చూడగా ఎనిమిది తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్టు గుర్తించాడు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

'త్రీ ఇడియట్స్' చిత్ర ప్రదర్శన



సినిమాను వీక్షిస్తున్న విద్యార్థులు

పటాన్‌చెరు టౌన్: త్రీ ఇడియట్స్ సినిమాను గురువారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ప్రదర్శించారు. ఈ చిత్రం న్యూయార్క్‌లోని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయంలో ప్రత్యేకంగా ప్రదర్శించిన విషయం విదితమే. విద్యపై సందేశాత్మక చిత్రంగా ఈ చిత్రాన్ని పరిగణిస్తుండటంతో విద్యార్థులు శ్రద్ధగా వీక్షించారు. అమీర్‌ఖాన్, ఆర్.మాధవన్, శర్మన్ జోషి, కరీనా కపూర్, బోమన్ ఇరానీ, ఓమి వైద్య తదితరులు నటించిన ఈ చిత్రం హిందీ భాషలో ఆంగ్ల ఉపశీర్షికలతో ప్రదర్శించారు.